ఆంధ్రభూమి వివిధ వాఙ్మయం

ఆదివారం 6-2-1972

సీరియల్ నవల

సుగంధి

(4)

(గతవారం తరువాయి)

—శ్రీమతి పరిమళా సోమేశ్వర్

ఆ నెలవలన్నీ సుగంధి కులాసాగా గడపేసింది కమలతో పెళ్ళి సంబంధం నిశ్చయమవటం పెళ్ళికూడా జరిగి ఆమె అత్తవారింటికి వెళ్ళిపోవటంకూడా జరిగినట్ట అ నెలవులోనే కమల అత్తవారిది ఏలూరు. చిన్నక్కయ్య అక్కవారింటికి వెళ్ళిపోతుంటే సుగంధి తను అనుకున్నంతగా బాధపడలేదు. అలా బాధ పడనందుకు ఆమెకే ఆశ్చర్యం వేసింది ఇదివరకంటే సున్నితంగా తన మనసిప్పుడు లేదని ఆమెకు తెలిసింది ఇంతకుముందు తన జీవిత పరిధి బాలా చిన్నది తనకు తెలిసిన జీవితమంతా పుస్తక పఠనంవల్ల తెలుసుకున్నదే కాని యిప్పుడు కొత్త ప్రదేశంలో, వయసులో, విజ్ఞానంలో పరిణతి చెందిన వివిధ రకాల వ్యక్తులమధ్య తిరుగుతుండటంవల్ల జీవితాన్ని గూర్చిన తన దృక్పథంలో కూడా మార్పులు రా సాగినయ్ అందుకే చిన్నక్కయ్య తమందరినీ విడచి వెళ్ళిపోవటంలో అతి సహజంగా తీసుకోగలిగింది సుగంధి.

కాలేజీలు తెరిచేక పేపరిచ్చేరు. సుగంధికి ఆనందాశ్చర్యాలను కలిగిస్తూ అన్ని పేపరలోనూ ఫస్టు మార్కులు ఆమెకే వచ్చినయ్. ఆయేడు వీయూసీలో ఉన్న ఆరువందల మంది విద్యార్థినీ విద్యార్థులలో మొదటి దానిగా నిలబడింది మార్కులలో కాలేజీ జర్నలిస్టుపదినంనాడు దాసశామె నవిందనీ ప్రిన్సిపాలుగారు ఆమెకొక పుస్తకాన్ని కూడా బహూకరించేరు అప్పటి నుండి కాలేజి అంతటా సుగంధి పేరు మారుమోగిపోయింది. తోటి విద్యార్థినీ విద్యార్థులంతా మర్యాదలు ఆనూయ మితమైన గౌరవభావాన్ని పెంపొందించుకుంటే ఉపాధ్యాయులు వచ్చిన పరీక్షలలో ఆమె యూనివర్శిటీ ఫస్టు రావాలంటూ ప్రోత్సాహకరంగా మాట్లాడేవాళ్ళు ఇదంతా చూసి సుగంధికి సంతోషంతోపాటు కించిత్ గర్వంకూడా కలిగినమాట వాస్తవం.

కాని కాలంబాలా చిత్రమైనది హిమాలయ శిఖరాగ్రం నుండి భూతలం మీదకు జారి పడి అక్కడ నుండి పాతాళ లోకంలోకి దిగిపోయే గంగా ప్రవాహాలా ఒక వ్యక్తి జీవితాన్ని అమాంతం కొన్ని వందల మెట్ల క్రిందకు కూల్చివేయగలదు కాలం.

పి ఐవరి మొదటివారంలో రెండురోజులు తలనొప్పి, జ్వరం వచ్చి కాలేజీకి వెళ్ళకుండా యింట్లోనే పడుకుంది సుగంధి మూడో రోజున కొంచెం నెమ్మదిగా ఉన్నట్టనిపించి బారన్నం తిని కాలేజికి వెళ్లింది ఎక్కడ పాఠాలు పోతాయోనన్న భయంతో కాని పాయంత్రం కాలేజి నుండి యింటికి వచ్చేసరికి సూటిముగు డిగిలి జ్వరం వచ్చింది ఆరోజు మంచం మీద పడుకున్నదలా మరల నెల రోజుల వరకు మంచంలేగలేదు ఆమె జ్వరం డెపాయిడ్ లోకి దిగటం వంటిలు వాడినా కొద్దిగా తగుముఖ పడినప్పటికి విపరీతి అది డబుల్ టైఫాయిడ్‌లోకి దింపటం జరిగింది ఆమెకు జ్వరం వచ్చిన నవయి లో రామారావు, పార్వతీవచ్చి విజయవాడలోనే ఉండిపోయేరు సుగంధికి జ్వరం తగ్గి పథ్యం తీసుకున్న తరవాత వారం రోజులకు యింటికి వెళ్ళేరు తనతోపాటు సుగంధిని కూడా విశ్రాంతి తీసుకుంటానికి యింటికి వచ్చి పది రోజులుండమన్నా సుగంధి వినలేదు.

కాలేజీ చివరిరోజులవటం వలన విద్యార్థినీ కాలేజు కూడా పెట్టి పాఠాలు చకచక పూర్తిచేసున్నారు లెక్చరర్లు కాలేజీ యింటికి దగ్గరోనే ఉండటంవల్ల సుగంధి రోజూ వెళ్ళకపోయినా పాఠాలన్నీ వినేసింది కాని యింటికి వెళ్ళేక ఏమీచదవలేక పోతోంది ఈ టైఫాయిడ్‌వల్ల ఆమె శరీరంతో పాటు మెదడు కూడా నీరసించి పోయింది. ఏమాత్రం చదివినా అలసట రావటం ఇదివరకు వచ్చిన పాఠాలు కూడా జ్ఞాపకం లేకపోవటం. వచ్చిన పాఠాలు వచ్చినట్లే మర్చిపోవటం. జరిగేది దానికితోడు వెంటనే అంతా సరిగా కాలేజీకి వెళ్ళకపోవటం వల్ల చాలా పాఠాలు స్వంతంగా చదువుకో వలసివచ్చింది. తగినంత వయసు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం రెండూ లేకపోవటం వల ఏదో లీలగా తప్ప స్పష్టంగా అర్థమయేది కావు ఆ పాఠాలు. అర్థంకాని విషయాలు లెక్చరర్లు నడగాలంటే నా మోషీగా భావించేది సుగంధి. ఒకటి రెండు సార్లు శక్తుంతల నడిగితే "బాబోయ్ నీకు చెప్పగలనా నేను; నీలాటి 'జీనియస్'కి నేను పాఠాలు చెప్పటమేమిటి?"అంటూ తప్పించుకునేది.

వీటన్నిటికి తోడు జ్వరం వచ్చిన నెల రోజులలోనూ వదిన మనస్త్వాన్ని బాలవరకు అర్థంచేసుకుంది సుగంధి కృష్ణమూర్తి తన స్కూలోని పిల్లలకు ప్రైవేటుగా పాఠాలు కూడా చెప్పుండేవాడు. అతను పాఠాలు బాగా చెప్పాడని స్కూల్లో మంచి పేరుంది అందుపల్ల ఆడపిల్లలు. మగపిల్లలు అంతా ఆయన దగ్గరకు ట్యూషన్ చెప్పించుకోవడానికి వస్తారు.

వాళ్ళు వచ్చి పాఠాలు చెప్పించుకవెళ్ళేదాకా సుమిత్ర ముఖం దుఃఖంతో ఉండేది. ప్రైవేటుకొచ్చే అమ్మాయిలో వదిహేను, పదహారేళ్ళ వయసు వాళ్ళుండేవాళ్ళు. వాళ్ళకెదురుగా కూర్చుని వాళ్ళకి తన వర్తి పాఠాలు చెప్పటం ఆమెకు ఏమాత్రం యిష్టముండేదికాదు వయసులో ఉన్న ఆడపిల్లలకు అతని నిస్పృహతగా ఉంటే వారి అశ్రద్ధకు అతనెక్కడ లొంగిపోతాడోనని ఆమె భయం

వాళ్ళతో కొంచెం సవ్వుతూ మాట్లాడినా పాఠాలకాకి మగతనా వినయా లేమనా ఎక్కువసేపు మాట్లాడినా ముళ్ళ మీద కూర్చున్నట్టుండేది సుమిత్రకి కాలగలిసి వేలా అటూ యిటూ వంటిట్లో నుండి వరండాలోకి నాలుగైదుసార్లువచ్చి తొంగి తొంగి చూసేది

ఇటు తన మనసులోని భయాందోళనలను పిల్లకు విప్పి చెప్పే ఎనువులేక అటు భర్త పవరన సను అతి సామాన్యంగా తీసుకోగలిగే సిబ్బరమూలేక కుళ్ళి కుళ్ళి ఏడ్చేది సుమిత్ర. ఇదంతా సూక్ష్మగా గమనించిన సుగంధి జ్వరంతో ఇబ్బందిపుస్తున్న ఆ రెండు వెలలోనూ వసిగట్టగలిగింది.

పదినను చూస్తుంటే సుగంధికి ఎంతో జాలివేసేది సూటిగా భరతో అనలేక పోతే నంద రాన్ని పురస్కరించుకుని సాధిస్తుండేది సుమిత్ర.

ఎప్పుడైనా కృష్ణమూర్తి "ఏమిటే ఆ మురికి చీర కట్టుకున్నావ్?" అని భార్యతో అంటే

"ఆఁ! నా మొహానికి ఏం చీరకట్టు కుంటేనేం? నాఅందచందాలు మీక్కావలసి వచ్చినవా?" అనేది సాగదీసూ ఓసారి కట్టుకోనని ఎదురుచూసిన ముదురాకు పచ్చచీర కొనుక్కుంది సుమిత్ర

"అమ్మమ్మలా ఏమిటి చీర?" అంది సుగంధి ఆ రోజు కృష్ణమూర్తి కూడా అక్కడే ఉన్నాడు.

"నేను మాత్రం ముసలిదాన్నైపోయేదాకా ఇద్దరు పిల్లల తల్లిని. పెళ్ళికాని పిల్లల్నీ తలకు బొకుకులు నారు రమ్మంటే ఎలా పనయ్?" అంది మూతి తిప్పుకుంటూ సుమిత్ర "అదేమి టొదినా అప్పుడే ముసలిదానైనా నానంటున్నావ్? నీకిప్పుడింకా పట్టుమని పాతికైనా కూడా లేవు. "ఈ రోజుల్లో నీ వయసు అమ్మాయిలకు ఇంకా పెళ్ళికూడా అవటం లేదు" అంది సుగంధి

"నీకు తెలియదులేవమ్మా మొగబాళ్ళ సంగతి పెళ్ళయి ఒక పిలలో పిలో పుట్టగానే మగవాడికి భార్యమీద మోజు తీరిపోతుంది. భర్త ప్రేమలేని ఆడది ఏవయసు దైతేనేం మనలో దాంతోనే సమానం."

"దాల్లే విచ్చిమాటలూ నువ్వూను. పోరు మూనుకో" అనే వాడు అన్నయ్య

"ఔను నేను విచ్చిముండను. నేను మాటాడేవన్నీ విచ్చిమాటలాగానే కనిపిస్తాయ్ మీకు. నేనేమన్నా ఇంగ్లీషు పదపులు నెలగబెట్టేనా ఏమన్నానా తమత్కారంగా, నుతారంగా మాటాడటానికి: "అంటూ ఉడ్రున ముక్కు చీదేసేది

అన్నయ్య యింటి కోపంతో పరేం అనలేక అక్కడ నుండి వెళిపోయేవాడు.

స్కూల్లో ఏదో పంక్షనుండి అలస్యంగా యింటికి వచ్చేదన్నయ్య నిజానికి అన్నయ్య స్కూలు విడిచేక నరాసరి యింటికి వచ్చేసాడు కళ్ళులు. స్నేహితులు యిలలో అలవాలేమీ లేవన్నయ్యకు అలాటిది ఒక అరగంట అలస్యంగా యింటికి చేరుకున్నా సహించగలిగేది కాదు సుమిత్ర.

ఆ రోజు కృష్ణమూర్తి యింటికి వచ్చేసరికి రాత్రి తొమ్మిదిగంటలయింది. అప్పటికే సుమిత్ర గొడుక్కోవటం. ముక్కు చీదుతోవటం, నీరసిని రెండు బాదటం. చివరకు తిగించకు వదుకోవటం అన్నీ అయినయ్.

అతను తలుపు తట్టగానే సుగంధే వెళ్ళి తలుపు తీసింది.

"పడిసేదే!" అనడిగేడు కృష్ణమూర్తి బొక్కా పిడిచి వంటికి తగిలిస్తూ.

"పడుకుంది."

"ఎం? వంటో బాగాలేదా?" అంటూ గదిలోకి వెళ్ళేడు

జాసేపటికి "నాకా ఏరోగం లేదు మాయరోగమొక్కటే దావురించింది" అని సుమిత్ర అనటం.

"ఏమిటా మాటలు? ఏడ్చులూ? ఇంటికి వచ్చిన దగ్గరనుండి ఎప్పుడూ ఏడుపు మొహం ఎదురవటం" అని అన్నయ్య అనటం, "ఔను. నాది ఏడుపుగొట్టు మొహంగానే కనిపిస్తుంది మీకు. పగలలు కలతల నవ్వి కన్నీరు ముఖాలుచూపెక కలుపున్న కళ్ళాంది ఏడుపుగొట్టు ముఖం కాక మరేం ముఖం లాగా కనిపిస్తుంది. ఇంకా నేను [illegible] ఆరోగ్యంగా" అని [illegible] అంటూ" అంటూ [illegible] తీయటం విని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చదువుతున్న స్వామి ఏదో అలజడిపోకగా పేపరు నుండి తలతి కిటికీగుండా బీ థి లో కి చూడాలని అవిశ్రాంతంగా రోడ్డుమీది జనం గుమికూడి ఏదో వింతచూస్తున్నారు "పిచ్చిది పాపం ఈ బాధకంటే తొందరగా చనిపోవేయం అబ్బా! గాయాలు బాగా తగిలాయి. రోజులో హాస్పిటల్‌కి తరలిం: అని రకరకాల మాటలు వినిపిస్తున్నాయి ఆ గుంపులోనుండి జీతిలో ఇద్దరు వ్యక్తులు వచ్చి నడేసి గబగబా గుంపు వద్దకు వచ్చారు స్వామి "ఏమిటోఏమైంది" అని అడుగుతూ

"ఎవరో పిచ్చిదనుకుంటా బస్సు పిల్లలు వెంటపడినందుకే పరిగెడుతున్న దాన్ని ఆలోరు కుమ్మేసింది బాబూ" ఎవరో వృద్ధుడు వివరించాడు స్వామికి స్వామి ఆమెను చూడాలని గుంపులోనుండి రెండడుగులు ముందుకువేశాడు ఆమె స్పృహ లేని స్థితిలో పడివుంది. వయస్సు 40 నంవత్సరాలు వుండవచ్చు చేతులమీది కాళ్ళమీద గాయాల రక్తచిహ్నాలున్నాయి. ఎన్ని గోళీలగానో నంస్కారంలేనట్టున్న జుట్టు ముఖంపై చెలాచెదురుగావుంది. వేసిగిన బట్టలు ఆమె శుష్క దేహాన్ని దాచలేక తన నిస్సహాయతను చాటుతున్నాయి. ఆయానంతో ఆమె గుండె అతివేగంగా ఎగిసిపడుతుంది ఆ ముఖంలో దైన్యం గూడుకట్టుకునివుంది. నుత మెత్తని స్వామి హృదయం నీరైంది ఆ దృశ్యం చూడాగానే కళ్ళలో తిరగలోయిన నీటిని బలవంతంగా అణిచిపెట్టాడు సహజ గంభీరుడైన స్వామి శక్తించినశరీరంతో ముడుతలు పడిన శరీరంతో అతి దీనంగావున్న ఆ ముఖంలోకి మరల్కొంపారి పరిశీలనగా చూచాడు స్వామి. అంతే ఆ ముఖం... చిరపరిచయమైనదిగా కనిపిస్తోంది "ఎవరూ దక్కుమొక్కూ లేనట్టుంది. దర్యాప్తుపరికి ఎంగా చేరదాం" అంటూ వాడొక పుక్కాట్టుడు "పూర్వ జన్మలో చేసుకున్న పాపంవల్ల ఇలాంటి గతులు వస్తాయి ఎంత మోసపాపం చేసిందో..." అన్నాడొక వేదాంతి

"ఇప్పుడో ఇంకాస్పృపటికోలా వుంది చేర్చినా ఏంలాభంలేదు." అన్నాడొక నిరాశావాది

"పాపిపోకడ మానరాకడ ఎవరు చెప్పగలరు? చచ్చినాక ఈ ఎండలోపడి వుండవలసిందేదా పాపం...ఎక్కడివుట్టిందో... ఎక్కడ పెరిగిందో... ఈ గతి పట్టింది". జాలిపడుతూ అన్నాడు మరొక దయగల మనిషి

అక్కడవున్నవాళ్ళంతా ఒక మాట అనుకొని రిక్షాతీసికొచ్చి హాస్పిటల్‌లో చేర్చాని నిశ్చయించుకున్నారు.

"హేరగవాసి:నీలిలు ఎంతవిచిత్రంగా వుంటాయి అంత బాధకరంగా నూ వుంటాయి"అనుకుంటూ కొందరు తమ దారిని తాము పోతున్నారు

అక్కడే నిలిచిన సోమికి ఇవేమీ వినిపించటంలేదు అంత దుస్థితిలో వున్నా ఆమె ముఖంలో ఉరిమ వ కాశికి చెందిన వర్చస్సేదో కనిపించింది స్వామికి పేద వాళ్ళపై దిక్కులేనివాళ్ళపై మామూలుగా అతనికి కలిగే జాలి కాకు దా ఏదో ఆత్మీయతతో కూడిన బాధ అతనిలో సమ్మద మోపిన పెల్లుసాగింది

ఈమె... ఈమె... ఎవరు... ఈమె... ను...నే నెక్కడో...చూదాను కాని...

పి. యస్. రామానుజాచార్యులు

ఎవరు?...ఎక్కడ?... చూడా...ను అతని మనస్సు అతంగా గతాన్ని వెతుక్కు సాగింది ఈ...మె... ఎవరో కాదు... తన ... రాధ .. ఊహూ!.. కాదు... ఊహూ!...అవును... కొంచెం లావు టి ముక్కు... చిలిపికళ్ళు,విశాల ఫాలభాగం... అవును... ఈమె తన రాధే

"రిక్షా ఇంకా ఎప్పుడొస్తాడో ఏమయి పోట్టో ఈయమ్మ" అంటున్న ఒక అవ్వ మాటలకు పరధ్యానం నుండి తేరుకుని తలతిప్పి అడిగాడుస్వామి.

"ఆ! రిక్షా వస్తుందా? ఎవరుతెస్తున్నారు?"

"రిక్షాకోసం ఎల్లారుబాబూ!ఇంకా రానేదు" అంది అవ్వ.

ఏదో నిర్ణయించుకున్న స్వామి ఆమెను తన ఇంటికి తీసికురమ్మని అక్కడి వ్యక్తులతోచెప్పి, ఇంటికి వరిగెత్తి, అక్కడున్న పని కుర్రవాణ్ణి తన అర్జంటుగా రమ్మన్నానని చెప్పి తమ కుటుంబడాక్టర్ని తీసికురమ్మని వాణ్ణి పరుగుతీయించాడు. నలుగురు వ్యక్తులు మోసుకొస్తున్న రాధను పరుండబెట్టడానికి అక్కడున్న మంచాన్ని చూపించాడు వాటలురావి మూగవానిలా. అంతలో లోపలినుండి ఏమిటో చూదామని బయటికి వచ్చిన లలిత (స్వామి భార్య) హాలులోని దృశ్యాన్నిచూచి ఆశ్చర్యంతో "ఏమిటిది? ఎవరీమె? ఏమైందండీ."అని సూచివద్దకు వచ్చి అడిగింది కాని అతని పెదవుల కదలికల్ని చెప్పనిర్జగించటం లేదు మౌనంగా, నిస్సహాయంగా వుండిపోయాయి కానీ.. అక్కడి వ్యక్తుల ద్వారా ఆ విచ్చిదాని ఇదంతం తెలుసుకుంది అనలేఖంగాదు మనస్తత్వం గల లలిత ఇంకాస్త బంగారుగా స్వామి చేతులు పట్టుకుని. "ఏ మండీ! ఏమిటిదీ! ఇలాంటి పనులు నాకనలేలయిం మీరీ జాలి. గిలీ అంటూ దారినిపోయేవన్నీ నెత్తిన రాచుకుంటారు మీ భాధనంకానీ ఆవలే పిల్లలు కల వాళ్ళం. ఆ పాపంకాస్తా మనింట్లో గుటుక్కుమందంటే తలినక్షతంమంచిది కాకపోతే..."

"లలితా!"గంభీరమైన స్వామి కంఠం లలిత వాక్ప్రవాహానికి అనకట్ట వేసింది ఆ అపశకునపు మాటలు స్వామిహృదయం బరించలేక పోయింది. ఆ ముఖంలోనిబాధ, కోపం అసహనం ఏవేవో భావాలు వ్యక్తం కాకుండా నున్నని పొరలవేసిన గాంభీర్యం లలితను నోరు మూయించింది. భర్త మోములోని ఆ గాంభీర్యం ఆమెలో ఏదో ఆశక్తితను వ్యాపింపచేసింది. అంతే; అలా చూసూ ఉండటం తప్ప ఇంకేమీ చేయలేక పోయింది

ఇంతలో మెడికల్‌బ్యాగ్‌తో డాక్టరు ప్రవేశించాడు. స్వామి అతనికి విషదేని రాధను చూపించి పరిస్థితి వివరించాడు డాక్టరు రాధను పరీక్ష చేసున్నాడు

"డాక్టర్! ఎంతడబ్బయినాసరే! ఆమెను బతికించండి!" అన్నాడు స్వామి ప్రాధేయ పూర్వకంగా.

డాక్టర్ తలెత్తి ఏవో బాబాలను వెతుకుతున్నట్లు స్వామి కళ్ళలోకి చూచాడు.

అది గ్రహించి స్వామి "క్షమించండి ప్రస్తుతం అంతకంటే నేనేమీ చెప్పలేను." అన్నాడు తలవంచుకొని.

డాక్టరు రాధను పరీక్షజేసి ఏదో ఇంజక్షన్ ఇచ్చాడు. గాయాలకు చికిత్స చేస్తున్నాడు. ఇంతలో రాధ కదిలింది కనులు మెల్లగా తెరిచింది. స్వామి ఆతృతంగా వెళ్ళి ఆమె తలవద్ద కూర్చుని తలనిమరసాగాడు రాధకన్నులు పైకెత్తి స్వామి ముఖంలోకి చూడసాగింది ఆలోచనగా.

"రాధా!" అన్నాడు చెమ్మగిల్లినకళ్ళతో

"రాధా:" నువ్వు విశ్రాంతితీసికో, తరువాత మాట్లాడవచ్చు"అన్నాడు స్వామిగద్గదికంగా.

"వద్దుస్వామీ: నన్ను మాట్లాడనివ్వండి. చివరఘడంలోనైనాతృప్తిగా కళ్ళుమూయని వ్వండి."

"రాధా: ఏమిటామాటలు" అన్నాడు స్వామి వింతిల్లాడుతూ

"నన్ను మాటాడనివ్వండి. నాహృదయం ఒకకోవెల. అందులో నేను పతిష్ఠించుకున్న ఏకైకదైవంమీరు ఇంతవరకి ఆ అర్హత లేదు మీకు నాకు శారీరకంగానే దూరం అయ్యారు కానీ మానసికంగా కాలేదు. మీ హృదయం నాకుతెలుసు నాహృదయపు కోవెలతలుపులు ఎప్పుడూ తెరిచేఉంటాయి. నాస్వామికి ఎప్పుడూ ఆరాధనజరుగుతూనే వుంటుంది మీరు శారీరకంగా నాకుదూరం అయ్యాక నాఆరోగ్యం పతనమయ్యింది. నేను హృదోగిని. డాక్టర్లు ఇప్పుడు పెదవి విరుస్తున్నారు. మీవచ్చునివడలో నిర్మలంగా శాశ్వతంగా నిద్రపోవాలని ఎన్నో సార్లుఅనే దాన్ని. అదొక్కటే ఈదినురాలి పుధుర మైన అంతిమకోరిక" ఆయాసంతో కాన్న

(మిగతా 4వ పేజీలో)

తీపిచావు - చేదుబతుకు

జాతీయాదాయము - పారిభాషిక పదములు

(జాతీయాదాయం తదను బంధ అంశాలపై టి. సూర్యనారాయణ వ్రాసిన వ్యాసావధరంపని ఇదే రెండవ వ్యాసం తొలివ్యాసం జనవరి 30 వతేదీ ఆదివారం సంచికలో ప్రచురితమైనది - ఎడిటర్)

1 మొత్తము జాతీయాదాయము (జి యస్. పి)

ఒక సంవత్సరంలో ఒక దేశంలో జరుగు వస్తు సేవల విలువ మొత్తము జాతీయాదాయము. ఈ ఉత్పత్తిని వివిధ భాగాలుగా వర్గీకరించవచ్చు సమాజం వినియోగించే వస్తువుల సముదాయం ఒక భాగం వినియోగ వస్తువులు- ఆహారము, వస్త్రము, ఆరోగ్యమువంటివి ఇవి కాకుండా ఉత్పత్తిదారులు చేసే పెట్టుబడి ఖర్చు కూడా ఉన్నది. యంత్రాలకు, భవనాలకు, ముడిసరుకులకు, వాహనాలు మొదలైన వాటికి పెట్టుబడి జరుగుతూ ఉంటుంది దీనివలననే ఆర్థిక సంస్థలు నిలుస్తాయి. పెరుగుతాయి. దీని కాలంకు ఖర్చును పెట్టుబడి అందాము ఇదికాక ప్రభుత్వం కూడా పరిపాలన, రక్షణ సౌకర్యాలవిధులు నిర్వహించటకై కొంత ఖర్చు పెడుతూ ఉంటుంది ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ భాగం అనాలికి పెరుగుతూ ఉంది ఈ ప్రభుత్వ ఖర్చును కూడా మనం లెక్కకట్టాలి

వీటితోపాటు విదేశాలతో మనకు వ్యాపార సంబంధాలున్నాయి ఎగుమతి దిగుమతులు నికర మొత్తం కూడ జాతీయాదాయంలో భాగమే

మొత్తం జాతీయాదాయంలో ఈవిధంగా బాలా భాగాలున్నాయి ప్రస్తుతానికి మనం మూడు భాగాలు తీసుకుందాం. అవి అనాదిధరలలో వినియోగము, పెట్టుబడి, ప్రభుత్వ ఖర్చు, వీటి కలయికే జాతీయ ఆదాయము అవుతుంది.

మొ జా = వినియోగం + పెట్టుబడి + ప్రభుత్వ ఖర్చు

2 నికర జాతీయోత్పత్తి (నికర జా) (యన్ యన్ పి)

[illegible] ఉత్పత్తి [illegible] వినియోగ వస్తువులు, ఆహారము, వస్త్రము, ఆరోగ్యమువంటివి ఇవి కాకుండా ఉత్పత్తిదారులు చేసే పెట్టుబడి ఖర్చు కూడా ఉన్నది. యంత్రాలకు, భవనాలకు, ముడిసరుకులకు, వాహనాలు మొదలైన వాటికి పెట్టుబడి జరుగుతూ ఉంటుంది దీనివలననే ఆర్థిక సంస్థలు నిలుస్తాయి, పెరుగుతాయి. దీని కాలంకు ఖర్చును పెట్టుబడి అందాము ఇదికాక ప్రభుత్వం కూడా పరిపాలన, రక్షణ సౌకర్యాలవిధులు నిర్వహించటకై కొంత ఖర్చు పెడుతూ ఉంటుంది ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ భాగం అనాలికి పెరుగుతూ ఉంది ఈ ప్రభుత్వ ఖర్చును కూడా మనం లెక్కకట్టాలి

వీటితోపాటు విదేశాలతో మనకు వ్యాపార సంబంధాలున్నాయి ఎగుమతి దిగుమతులు నికర మొత్తం కూడ జాతీయాదాయంలో భాగమే

మొత్తం జాతీయాదాయంలో ఈవిధంగా బాలా భాగాలున్నాయి ప్రస్తుతానికి మనం మూడు భాగాలు తీసుకుందాం. అవి అనాదిధరలలో వినియోగము, పెట్టుబడి, ప్రభుత్వ ఖర్చు, వీటి కలయికే జాతీయ ఆదాయము అవుతుంది.

మొ జా = వినియోగం + పెట్టుబడి + ప్రభుత్వ ఖర్చు

2 నికర జాతీయోత్పత్తి (నికర జా) (యన్ యన్ పి)

విలువ నికర మొత్తంలో చెప్పడమే సరైనది సాధారణంగా ఐదారుభాగాల వరకు ఈ తరుగుదల ఉండవచ్చు. పాలీనా ఉత్పత్తి యంత్రాలగుండుంది ప్రవహించే వస్తు నికర విలువను మనం 'నికర జాతీయోత్పత్తి' అంటున్నాము.

మొత్తం జాతీయాదాయం మైనస్ తరుగుదల = నికర జాతీయోత్పత్తి

మొ జా = 100 అనుకుని, తరుగుదల ఐదు భాగం తీసుకొంటే నికర జా. = 100-5 = 95 అవుతుంది.

3. ఉత్పత్తికారకాల దృష్ట్యా జాతీయాదాయం (జా)

కామికులు, పెట్టుబడిదారులు, వ్యాపారులు తదితరులు కలిసి వస్తుసేవలను ఉత్పత్తి చేస్తారు. తమతమ ఆదాయాలను సంపాదించుకుంటారు వేతనాలు, వడ్డీలు, బడుగులు, లాభాలు మొదలైనవాటి రూపంలో ఈ ఆదాయాలంటాయి.

ఒక పరిశ్రమ చేసిన ఉత్పత్తి విలువ ఆ పరిశ్రమలోని ఉత్పత్తి కారకాల ఆదాయాలకు సరిపోతుంది.

అయితే ప్రభుత్వము కొన్ని పరోక్ష పన్నులను ఉత్పత్తిమీద విధిస్తుంది అన్న శిష్ట పన్ను, ఎక్సైజ్ సుంకము మొదలగునవి అసలు ఉత్పత్తి విలువకు ఈపరోక్ష పన్నులు కలిపితే మార్కెట్ విలువ అవుతుంది. కారకాలు మొత్తములు కలుపుకొని నికర జాతీయాదాయంగా చెప్పుకున్నాం. ఇప్పుడు ని. జా. నుంచి పరోక్ష పన్నుల భాగం తీసేసే. ఉత్పత్తి కారకాల దృష్ట్యా 'జాతీయాదాయం' వస్తుంది

ఉత్పత్తి విలువ + పరోక్ష పన్నులు = ని. జా—(1)

ని జా. మైనస్ పరోక్ష పన్నులు = జా —(2)

"ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయ ఆదాయము" అన్న పదాన్ని కుదించగా 'జాతీయాదాయము' అంటున్నాము ఈ పరోక్ష పన్నులు 4 అనుకుందాం పైన ఇచ్చిన వివరాలను కలుపుకుంటే పరిస్థితి ఇది

మొ జా. = 100

ని జా = 100-5 = 95

జా = 95-4 = 91

ఈవిధంగా ఈపారిభాషిక పదాలను మనం అర్థం చేసుకోవాలి

కొన్ని సందర్భాలలో ప్రభుత్వం పరిశ్రమలకు కొంత ఉపకారం మొత్తాలను సహాయము చేస్తూ ఉంటుంది మనం సామాన్యముగా చేసేత భాది వస్త్రాలమీద రాబట్టు పొందుతూ ఉంటాము ఇతర విధాలకూడ ప్రభుత్వం సేరుగా సహాయం చేస్తూ ఉంటుంది పిటిని 'సబ్సిడీలు' అంటాము అనలు ఉత్పత్తిధర 10 అయితే అందులో సబ్సిడీ ఒక్కటి అనుకుంటే మార్కెట్ విలువ (10-1) 9 అవుతుంది అనగా అమేరకు ప్రభుత్వంసాయపడిందన్నమాట కనుక ని జా వస్తు సేవల విలువ అయినపుడు దానికి సబ్సిడీలను కలుపుకుంటే ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయాదాయం వస్తుంది ఇందాక

4. వ్యక్తి ఆదాయము (పర్సనల్ ఇన్‌కమ్) (వ్యక్తి):

ఉత్పత్తి కారకాలకు వారు సంపాదించే ఆదాయం చేతికి వస్తుంది ఇదికాక ప్రభుత్వం కొన్ని ఉపకార ధర్మాలను చేస్తూ ఉంటుంది పెన్షన్‌లు నిరుద్యోగులకిచే ఉపకారం వేతనాలు, శరణార్థులకి విడిలంగులకు చేసే ధర్మం, పేదలకు చేతికి వస్తువులు పీటిని పరిశీలిస్తే వ్యక్తి ఆదాయము అనగా ఒక వ్యక్తి సంపాదన

(మిగతా 6వ పేజీలో)

తలనొప్పి బిళ్ళను వేసుకొనుటకు భయపడి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి నిరపాయమైనది, సందుకలది, దానిలో ఆశ్చర్యకరమైన ఎఫెక్ట్ ఉంది.

ఆశ్చర్యకరమైన ఎఫెక్ట్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు స్థానిక నిరపాయమైన, నిశ్చయమైన ఉపశమనమును కలిగిస్తుంది.



SQUIBB SARABHAI CHEMICALS

Shilpi HPMA 21/71 TEL

గొంతుక బాధ?

సైఫాయిడ్స్ దవ్వరించండి

సైఫాయిడ్స్ మీ గొంతు బాధను తొలగించి ఉపశమనం కల్గిస్తాయి. మీ నోటిని తాజాపరుస్తాయి.

సైఫాయిడ్స్ మీగ్రామాలందుపల్ల, పాట పాడేందుపల్ల పెద్ద మాట్లాడేందుపల్ల పొడి అరిపోయి నున్న పర్చడిన గొంతుకను దవ్వడానం కల్గించి ఉపశమనం చేకూర్చుతాయి, మీ గొంతులో గురగుర బయలుదేరినప్పుడల్లా ఒక సైఫాయిడ్‌ను దవ్వరించండి. మీ నోరు సరిగా లేకపోతే పల్లపునాన్ని కల్గించే సైఫాయిడ్‌ను దవ్వరించండి. పన్నిపార్లైనా దవ్వరించవచ్చును. సైఫాయిడ్స్ ఇప్పుడు ఎప్పుడూ తాజాగా ఉండేటట్లు అందమైన ప్యాక్‌లో వస్తున్నాయి. వెంట తీసుకుపోవటానికి వీలుగా ఉంటాయి.

మీ గొంతుకకు సైఫాయిడ్స్ అవసరం

ఒక ప్యాక్ నేడే కొనండి

నికోలస్ N తయారు



6-2-1972 నుండి 12-2-1972 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిష్టర్డు) చిక్కడపల్లి మెయిన్‌రోడ్- హైదరాబాద్-20

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1 ఏప్రిల్ 15 నుండి మే 14 వరకు)

మీఆర్థికస్థితి ఈ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు తప్పక విజయవంతమౌతాయి ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు లభిస్తాయి

మీఆర్థికస్థితి ఈ వారంలో మీకుతప్పక సంతృప్తి నీయగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు ఎక్కువగాఉన్నా మీరీ వారాంతానికి ఏకొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారనే చెప్పవచ్చు.

మీకుటుంబవాతావరణం ఆనందాయకంగానే ఉంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2 మే 15 నుండి జూన్ 14 వరకు)

మీఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించ నక్కర లేదు. ఈ వారమంతా మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు మాత్రం చాలా ఎక్కువగా ఉంటాయి

మీకుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందికాని వారాంతంలో మీవిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం అవుతాయి.

మిధునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14 వరకు)

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది. ఈవారాంతంలోమాత్రం మీ బంధుమిత్రులతో తగాదాలు ఏర్పడ కుండా జాగ్రత్తపడుట అవసరం.

మీరీవారపు ద్వితీయార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రం కొన్నయినా విజయవంతం కాగల వీలున్నది.

మీ ఆర్థిక స్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష, జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ఈ వారమంతా మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.ఈవారాంతంలోమాత్రమే మీచేతికి కొంత డబ్బు అందగల్గుతుంది.

మీ కుటుంబ వాతావరణం కూడా ఈ వారాంతంలో మాత్రమే మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్ని అందజేయ గల్గుతుంది.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది ఈ వారారంభంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది

మీకుటుంబవాతావరణం ఈ వారంలో మీ మనస్సుకెంతో ఆనందోత్సాహాలకు అందజేయగల్గుతుంది

మీరీ వారపు ప్రథమార్థంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు తప్పక లభిస్తాయి

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1, 2 సెప్టెంబరు 15 నుండి అక్టోబరు14వరకు)

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీరీవార మధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతంకాగల అవకాశం ఉంది. మీరు మీఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయాల్సిన అవసరం ఉంది.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి

తుల

(చిత్త 3 4 స్వాతి, విశాఖ 1 2, 3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

ఈ వారమంతా మీ చేతికి ఎదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని వారం మధ్యంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరు ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు

మీ కుటుంబ వాతావరణం మీకు వారంలో తప్పక మనశ్శాంతిని ఉత్సాహాన్నీ అందజేయ గలుగుతుంది

మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం కాగలవు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ. నవంబరు 15 నుండి డిసెంబరు 14 వరకు):-

ఈ వారమధ్యంలో మాత్రమే మీ చేతికి కొంత డబ్బు అందగల్గుతుంది. ఖర్చులు చాలా ఎక్కువగా ఉన్నా అంతకు సరి వడే ఆదాయం ఉండటంవల్ల మీరే విధంగానూ ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు

మీరీ వారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయ వంతమే కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారాలు మీకు తప్పక లభిస్తాయి

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్నీ అందజేయ గల్గుతుంది

ధనుస్సు

(మూల.పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 డిసెంబరు 15నుండి జనవరి 13 వరకు)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీ మనస్సుకెంతో ఆనందోత్సాహాలను అందజేయగలుగుతుంది ఈవారాంతంలో మీ గృహంలోగాని మీబంధుమిత్రులగృహాలలోగాని ఏవైనా శుభకార్యాలు జరిగే వీలున్నది

మీ కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతమౌతాయి.

మీ ఆర్థికస్థితి సంతృప్తినీయగలదిగానే ఉంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ఠ 1,2 జనవరి 14నుండి ఫిబ్రవరి 14 వరకు)

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవిలున్నవి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది.

మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయ గలదిగానే ఉంటుంది వారాంతంలో మాత్రం ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.

మీకుటుంబ వాతావరణం ఈ వారపు ప్రథమార్థంలో మాత్రమే మీకు మనశ్శాంతిని బేకూర్చగల్గుతుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం,పూర్వాభాద్ర1,2,3 ఫిబ్రవరి 15 నుండి మార్చి 14 వరకు

మీ ఆర్థికస్థితినిగూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వారపు ద్వితీయార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బుఅందుతుంది.

మీ కుటుంబవాతావరణం మీకు తప్పక మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది

మీరీ వారపు ప్రథమార్థంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు తప్పక లభిస్తాయి.

మీరీ వారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగల్గుతాయి

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి, మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీరీ వారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రమే విజయవంతం కాగలవిలున్నవి. ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే ఉంటాయి.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది వారాంతంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

తీపిచావు - చేదుబ్రతుకు

(కిత కేజీ తరువాయి)

అగి మళ్ళీమొదలుపెట్టింది రాధ.

"మీరు మీకుటుంబ తో వర్ధిల్లండి. మీ పదిలో శాశ్వతంగా తృప్తిగా నిన్నులుమూయగల అదృష్టవంతురాలిని నాజీవితంపడమటి వాలింధనినిలిసిఅదిఅస్తమించకపూర్వమే మీమ్ము చేరుకుని నా అంతిమకోరికనెరవేర్చుకోవాలని మిమ్మల్ని అన్వేషిస్తున్నాను. మీరు ఉదూరిలో ఉన్నారనితెలసి అక్కడికి వచ్చాను ఆరాధ్యత ఏమైపోయిందో మీపాదధూళితోనానుదుటన సింధూరతిలకం దిద్ది నాఅంతస్యాత్మ మీ అమృతహస్తాల చిదుగా సాగిపోనీయండి " ఆమనోదివెంట మాటలు వెగలటంలేదు. విపరీతంగావున్న గుండెపోటులో ఆమె నుక్కుతిరగనారంభించింది

అస్తమితంలోఉన్న ఆమెనుకూడలేకచెంపల మీదరారడఇట్టిన కన్నీటినితుడుచుకుంటూ "డాక్టర్!" అన్నాడు స్వామి అతిదీనంగా డాక్టర్ వంకచూసి.

"ఐయామ్‌సారీ! పరిస్థితి చెయ్యిదాటిపోయింది" అన్నాడు డాక్టరు తల్పక్కన తప్పిపెదవి విరుస్తూ.

"రాధా!" అన్నాడుస్వామి దుఃఖాన్ని అతిబలవంతాన ఆపుకుంటూ

ఆమె కిన్నులు అతనినే చూస్తూశాశ్వత నిద్రాతికోరికతోలు మెల్లగా మూసుకున్నాయి ఆమె అంతిమశ్వాస నృష్టికర్తనే గెలిచినవిజేతలనంతోషంగా పయనించింది ఆమె ఆత్మసంతృప్తిగా శాంతిగా హాయిగా ఆమెవద్ద నిలవుకునుకుంది. ఆమెతల ఈ ప్రపంచఆలోచనలను మోయలేక ప్రక్కకు జరిగిపోయింది.

"రాధా!" అన్న స్వామి గావుకేక ఆ గదిని ప్రతిధ్వనించజేసింది 44 సంవత్సరాలస్వామి 4సంవత్సరాల బాలునిలా బావురుమన్నాడు రాధశవంమీదపడి. హృదయ విదారకమైన ఆవ్యాళ్ళన్నిచూడలేకకాబోలు వళ్ళిమాన నూర్యుడుకొండదాటునదాక్కున్నాడు.

పరిస్థితిని అర్థంచేసికొన్న డాక్టరు తలవంచి ధైర్యంచెప్పన్నట్లు స్వామిభుజంపై చేయివేశాడు.

పరిస్థితిని అర్థంచేసికొన్న లలితమనసు ఈర్ష్యతో ఒక్కక్షణ ముడుచుకున్నా ఆమె సంస్కారం ఆమెహృదయాన్ని విశాలంచేసి ఈర్ష్యను పారద్రోలగా జాలిగల్గిన భర్త పరిస్థితినిచూచి ధైర్యంచెప్పా అనునయంగా పలకరించింది

*

"లలితా! రారంటే ఎవరనిచెప్పను* ఏ మని నిర్వచించను, ఆమె ఒకపవిత్రదేవాలయం లలితా!... పవిత్రదేవాలయం" అన్నాడు దోసిట్లోనిమల్లెలు రాధఫోటోమీద పోస్తూ

"ఇంతకాలం నాకెందుకు చెప్పలేదు చెప్పేనేనింతవరకూరానిచ్చేదాన్నా... ఇప్పటికైనా నా అపవిత్రదేవాలయాన్ని నిండు హృదయంతో సేవిస్తాను. ఆమెగురించినినా లని ఎంతో ఆతురతగాఉంది." భర్త అందిం దిన మరో దోసెడు మల్లెలు ఆ ఫొటోమీద పోసిమరీ అడిగింది లలిత.

"ఆమెగురించి నీకు సంతోషంగాచెప్పా లని ఇన్ని సంవత్సరాలుగడిపాను కానిఈ దుఃఖంతో చెప్పవలసివస్తుందను కోలేదు లలితా!"

ఒకప్పుడు ఈ రాధమాటలలో మందారాలు చిందించింది. చూపులలో సుందరనందనాలు సృష్టించింది. ప్రాణంలో తేనెల బాణాలు కురిపించింది. కృష్ణదియోగంతో నిత్యవిరహిణిలా తపించే అనాది రాధాదేవి తానని, నేనే తన గోపాలుడనని నా అణువణువులో ప్రేమ యమున్నానవతిని ప్రవహింపజేసేది.

పది సంవత్సరాలక్రితం నేనవి నెలవుల్లో రాధ దగ్గరనుండి ఒక ఉత్తరం వచ్చింది ఆమె ఎప్పుడు ఉత్తరం రాసినా ప్రతి అక్షరంలో అమృతధారలు కురిపించేది. ఆశతో కవరు చించాడు.

"ప్రియా! స్వామీ!" నాన్నగారు నా వివాహం నాకు తెలియకుండానే నిశ్చయించారట. ఇప్పుడేంచేయాలి? ఎన్నివిధాలా చెప్పినా నాన్న నామాట వినటంలేదు ఏం చేయాలో నీచేవెప్పు! లేకపోతే దైవనిర్ణయం తప్పదు.

ఇట్లు
నీ రాధ.

ఉత్తరంచదివేసరికి నాకు స్పృహ తప్పినంత పనైంది. రాధేనాఇలారాసింది... నా రాధేఇలా రాసిందా...ఎన్నిజన్మలకైనా మీ కోనమే నానర్వస్వం అర్పిస్తానని ఎన్నో ప్రమాణాలుచేసిన రాధ ఇలారాసిందా:... ఇది నిజమా... కలకాదుకదా:... ఇంకెవరైనా రాసి వుంటారా:...కాదు...నిస్సందేహంగా అది రాధరాసే. మబ్బులులేనినిర్మలాకాశంపైవెలిగే నిశ్చ తారాల్లాంటి రాధ అక్షరాలు అగ్నిగోళాలై నన్ను ఆదుని చేశాయి. నాకు ప్రపంచమే చీకటైనిటు తోచింది. తనేంచేయాలో నేనుచెప్పాలా. ప్రపంచమంతా విరోధమైనా ప్రేమఉంచేదాలు. భగవంతుడు దయమాలి నా మీద దయవుంచేదాలు. నాకు విదారమన్నదే వుండదు. అని మధురంగా పలికేరాధ. మీచల్లని పదిలోని పరణంలో మధురాను భూతినాకు ప్రసాదించదా స్వామీ! అని ఆవేశంగాపలికే రాధ వరాయిదై పోతున్నదా...ప్రళయ భూకంపం వస్తున్నట్లు వణికిపోయాను.

నేనూ, రాధ ఒకేసారి ఉద్యోగంలో ప్రవేశించాం. ఒకేస్కూల్లో పనిచేస్తున్నాం ఎప్పుడూ గంభీరంగావుండే రాధను నా చిలిపి చూపులతోకవ్వించేవాడిని. కళ్ళతోటే వంకరించి ఎన్నోసార్లు కళ్ళతోటే సమాధానం అందుకున్నా ఆమె ఎంత గంభీరంగావున్నా నాకళ్ళల్లోకి చూడాలని. నన్ను పలుకరించాలనే ఆమె యత్నం దాగేదికాదు.

ఒకరోజు వారపత్రికలో రాధపేరుతో. "రాధ" అనే కవితనువీంచింది. దా అర్థం అనందం ఇంతింతకాదు. ఒక్కవరుగునరాధముందువ్రాలాను.స్టాఫ్‌రూంలో ఒక్కతే ఉంది.

"రాధాదేవిగారూ! మీకవిత వ్రతికలో పండింది. రాధ అనేకథ రాధాదేవి అనే పేరుతో ఎంతఅందంగా అర్థమయిందో" అన్నాను అవనుదొరికేందని

ఆమెకిన్నులు సుతరంగారెపరెపలాడిం దినా చేతిలో వ్రతిక అత్యంతగా లాగడంలో ఆమె మృదుహస్తాలనాచేతులకు తగిలాయి అదితెలుసుకొని ఆమె సిగ్గుతో ముగ్గులా ముడుసుకొని, ఏమీ అనలేక ఒక్కక్షణం అక్కడే నిలబడి కళ్ళతో దీనవ్వేసి, వెళ్ళిపోయింది

"రాధాదేవిగారూ! మీరు కవయిత్రి అని ఎప్పుడుచెప్పలేదే" అన్నాను ఆమెను అవి వెయ్యాలని. ఆమె ఆగిపోయి "ఇప్పుడు తలిసిందిగా" అన్నది తలఎత్తకుండా వ్రతికవూసూ.

"ఇంకా ఏమైనా రాశారా?"

"ఎంచూస్తారా?" నూటగా చూచింది

"దయచేసి చూపిస్తారా?" అంతకంటే మాటలుగా చూసూ అన్నాను నేను

"అలాగేరేపు" అంటూ ఆమె వెళ్ళిపోయింది ఆమెకు సంభాషణ అంతటితో ముగిసింది

మరునాడు రాధ తనరచనలన్నీ చూపించింది ఆవన్నీ ఆ నాటి రాధాకృష్ణుల ప్రణయగాథలు, యమునాతరంగమృదంగ విన్యాసాలు, బృందావన మయూర మధుర విన్యాసాలు. ఆనాటి రాధాహృదయబృందావనిలో గోపాలుని పూజకై పూసిన లలిత లలితతనుమాలు అన్నీఎదివి ఆశ్చర్యంతో అబ్బిపైపోయాను అప్పటినుంచీ మాఇద్దరి మధ్యా మోసలతర తొలగిపోయింది

మరికొరోజున సాఫ్‌రూంలో నేనొక్కడినే ఏదో చదువుకుంటున్నాను మెరుపు తీగలా ప్రవేశించి "ఇది ఏలాఉందో చూడండి పతికలోవేసికోవచ్చనంటారా? విమీటిసన్లున్న రాధ కంతం నన్నేవో దివ్యలోకాలకు తీసికొనివెళ్ళింది అప్రయత్నంగా ఆమె చెయివట్టుకొని ఆమెకన్నుల కాంతిలో నాజీవితపుదారి వెతుక్కుంటూ అలాగే ఉండిపోయాను ఆమెకు ఏమనాలో తోచలేదు. క్షణంపాటు మధురమైన కలవరం కలిగింది. పీరియడ్ అయిపోయిన గంట వినిపించింది టీచర్సుంతా ఇక రూమ్‌లోకి వచ్చేసారు. రాధ నాచేయి విడిపించుకొని, "ఏమండీ! ఈ గేయం ఒక సారి చదువండి" అంది తడబడుతూ

"క్షమించండి రాధాదేవిగారూ!"

"నన్ను గారూ! అనొద్దు రాధా! అనండి" అన్నదామె తియగా నేనామె ఇచ్చిన కాగితానివిప్పి చదివాను.

తొలిచూపుల నాటి నుండి
కలలన్నీ నీవైనేనని
కలనైనా మెలకువనైనా
తలపులన్నీ నీవేనని
మనసులోని మధురాలమాట
మనవిసేయవే మయూరీ!

మొదటిచరణం రచనగానే "దీన్ని ఏ వ్రతికకూ పంపకండి " అన్నాను. అతి మాలే మోహంపెట్టి

"ఏం, ఎందుకూ? ప్రచురణార్హంగా లేదా" అన్నదామె నిరుత్సాహంగా

"లేదు" అన్నాను తాపీగా.

"అంతా చదివి మీ అభిప్రాయం చెప్పండి"

అన్నది కోపంగా నడిస్తూ.

తెలి వెన్నెల మధురుకన్నా
తమ నవ్వులే వెలుగులనీ
పూవిలతులని చూపుతగ్గా
నీ చిలిపిచూపులే వాడియనీ
మేరు ధరాధరముకన్నా
దీరుడవు గంభీరుడవనీ
మనసులో ఎప్పుడూ అనుకునేమాట
మరిమరి మనవిసేయ మన్నాననవే!

అంతా చదివిస్తే ఇది ఏ వ్రతికకూపంపవనని నమాణం చేయండి" అన్నాను.

"మీరింత వేళాకోళంగా తాపిస్తారనుకోలేదు ఈసారినిజంగా కోపంగానే అంది.

"దీనిని మీరు వ్రతికలకు పంపే అధికారం లేదండీ!"

"రానింది నేను వద్దనటానికి మీరెవరు:"

"రాసింది మీరైనా, రాసింది నన్ను గురించి."

ఇప్పుడేమంటారు అన్నట్లు కొంటెగా చూశాను.

"మిమ్మల్ని గురించి...దా!" తడబడుతూ అంది రాధ.

"ఇంకా దాచట మెందుకూ? ప్రతికలకు శుద్ధిగా ఇవ్వు. ఇది నన్నుగురించి రాయలేదూ!" ఎన్నాళ్ళుగానో నాలో దాచుకున్న అభిప్రాయం బయటపెట్టేశాను

"స్వామీ!" అంది రాధ. అలా అంటుందని నేనెప్పుడు ఊహించలేదు.

"మళ్ళీ ఒక్కసారి పిలువరాదా!" అన్నాను

"స్వామీ! ఇది మీ పేరుగా అనుకొని పిలువటంలేదు ప్రతికలకుశుద్ధిగా స్వామి నని భావించి పిలుస్తున్నాను " అందినా రాధ

"జీవించి ఉన్నంతవరకూ".

"అంతేకాదు. జన్మజన్మలకూ".

"తెలుగు మేస్టారు కొంచెం దూరంగా కూర్చొని పేపరు తిరగేస్తున్నాడు. ఇదంతా విన్నాడేమోనయింగా వుంది". అంది రాధ. అంతలోనే విలగ్యాంగు వచ్చి, "క్లాసుకు రారా మాస్టారూ " అంటూగోల. నేను క్లాసుకు వెళ్ళిపోయాను.

ఆ రోజు సాయంత్రం మల్లెపొదల చాటున మనక వెన్నెలకురుసుండగానేనూ, రాధ కలుసుకున్నాం.

"మీకోసం నా హృదయబృందావనంలో కుసుమించిన ఈ కావ్యకుసుమాలు అప్పగించాలని ఎలా అనుకున్నారు." తను రాసినవన్నీ నా పాదాలముందు పెట్టి నా పాదధూళి శిరస్సుపై ఉంచుకొంది.

"వద్దు రాధా! వద్దు చివేకలో. విజ్ఞానంలోనీవే నాకన్న అధికురాలవు" అన్నాను ఆమె చేతులు పట్టుకొని.

"మీరు నా స్వామి నేను మీ దాసిగా ఉన్నాచాలు అదే ఇహపరంగా భావిస్తాను."

"నాకు నీలాగ మాటాడటం చేతకాదు నీలాగ మనసులోని భావాలు వ్యక్తం చేయటం అంతకన్నా చేతకాదు కాని నిశ్శబ్దం తపించి, తపించి నిన్ను నేనాపాదించుకున్నాను. ఎప్పటికీ నాహృదయంలో నిలిచేది నువే రాధా:

"అంటుకు అర్థంతగల అందమైందాయి నాకులేవ " అంటూ రాధ రాని నవ్వుతెచ్చుకుంటూ మబ్బులోమంగ తప్పించుకున్న చంద్రుడు తన కాంతిని రెట్టింపు చేశాడు ఆ కాంతి తమ తలపదనాన్ని ఇంకా రెట్టిం చేస్తూంటే ఇంకా తలగా సిగ్గుపడ్డ నులలు రాధ వచ్చీ రాని నవ్వు కాంతికి ఓడిపోతున్నట్టు కనిపించాయి "రాధా బ్యూటీ ఈజ్ ఓన్లీస్కిన్‌డీప్ అందం చర్మవాసి మాత్రమే.. నీ ఆత్మ సౌందర్యన్నాకర్షించింది నన్ను నీ వాడిగాచేసికొంది." అంటూ రాధకొక మల్లెపువ్వు కోసియిచ్చాను

"ప్రియా:స్వామీ!" అంటూ ఆ మల్లెపువ్వు నా పాదాలపై ఉంచింది.

ఇలా నేనూ రాధ ఎన్నోసార్లు కలుసుకొని హృదయాలువిప్పి మాట్లాడుకున్నాం.

ఎన్నో కలలు కనాం ఎన్నో బాసలు చేసుకున్నాం నమ్మకాల పాలిచేసి వచ్చాయి విడువ లేక విడువ లేక ఒకరి నొకరం విరహం ఇంటికి వచ్చి వద రోజులు కాకుండానే రాధ దగ్గర నుండి విడుగు లాంటి ఉత్తరం

"నీ బాహు వంజరంలో బందినై, నీ మీ లిత నేత్రాలలోకి చూస్తూ నీ చేతుల్లోనే చచ్చిపోతాను" అని లెక్కలేనన్ని సారు చెప్పిన రాధ వరాయిదైపోతున్నది. ఆఖరి దైర్యాలు కన్నులు మూసుకొని వెనక్కి వాలాను రాధ పెళ్ళి కుదుర్చి వదుని ప్రక్కన వయ్యారంగా నడుస్తూ నా వైపే వసున్నది ఇద్దరూ నాపాదాలకు నమస్కరిస్తున్నట్టు కళ్ళల్లో మెదిలింది

"రాధా!" అని బాగా మూలిగాను.

ఆ రోజు స్టాఫ్ రూంలో నా చేయి మీద పట్టుకున్నవాడె నీను మీదాన నయ్యామ అన్నది ఆ మధుర భావ మొక్కటే నాకు మిగిలింది ఆమె సంసారంలో స్వర్గం పిలయాలి

ఆమె సుఖంగా వుంటే నాకు అదేచాలు అనుకున్నాను. ఎక్కడున్నా, విన్నా దీవిస్తుంటాను. కాని ఇంక నీధ్యాయలకు రాను నీ జీవితం నాశనం చేయను దూరంగానే ఉంటాను నాలో నేను అనుకున్నాను నాకు నేనే చెప్పుకున్నాను నేను రాధ సుఖాన్ని మాత్రమే ఆకాంక్షించాను.

మేనెల మిట్ట మధ్యాహ్నం ఎండఅగ్నిలా కురుస్తున్నది. ఎండలు పోయి తొలకరి జానలు వసాయని చెట్టు చేమలు బూడా ఆశతో బ్రతుకుతాయి. కాని నేను మాత్రం ఈ ఆరని జ్వాలతోనే జీవించాలి.

"కాఫీ తాగు స్వామీ!" అమ్మ గొంతు విని కళ్ళు తెరిచాను.

"ఏం తలనొప్పా?" నవ్వుతూ అడిగింది అమ్మ కణతల మీద చెయ్యివేసి చూసింది "లేదమ్మా!..."అంటూ కాఫీ తీసుకున్నాను. "ఎందుకలావున్నావ్... కళుపెర్రగా వున్నావ్" అమ్మగట్టిగానే అడిగింది

కాని నేను మాట్లడలేదు.

"అంగవైకల్యాన్ని దాచటానికి ప్రయత్నించటంకంటే ఇవాళ రేపటిదదుపుకున్న బాకు మనోవేదికల్యాన్ని దాచటానికి ఎక్కువ ప్రయత్నిస్తుంటారు" అంటూలోపలికొస్తున్న నాన్నచూసి తలదించుకున్నాను.

"ఏరా... ఇంకెన్నాళ్ళు వాయిదావేసావు స్కూలు నీవు ఉద్యోగంలో చేరిన మూడు సంవత్సరాలబట్టి మీ మామయ్యకు వాయిదాలు పెట్టలేక చస్తున్నాను ఈ సెలవుల్లో మంచి ముహూర్తాలున్నాయి తప్పకుండా పెళ్ళి జరగాలని వ్రాశాడు." అన్నారు తత్రం చేతికేసూ.

"నేను ఆలోచించుకోవాలి నాన్నగారూ! అన్నాను తలవంచుకొనే.

"ఇన్నాళ్ళు ఆలోచించి ఏం నిర్ణయించావు? ఇప్పుడు మాత్రం ఏం నిర్ణయిస్తావ్. ఇకచస్తే వాయిదా వెయ్యలేను.

"నిజమేరా: నాయనా!...మామయ్య ఈ సెలవుల్లో ఆగడు".

"ఇప్పుడేం తొందరొచ్చిందమ్మా"

"నీకు ఎప్పుడూ తొందరలేదు. కాని ఒక్కగానొక్క కొడుకు పెళ్ళి కళ్ళారా చూడాలని మాకు తొందర వుండదూ... ఎంతకాలంవలో బాకిలేనూ ఒక్కదాన్నే ఎంతకాలం గడపాలి" అమ్మకంఠం గద్గదంగా జీరపోయినట్లయింది. కాపీకప్పు తీస్తున్న అమ్మ కన్నీళ్ళు చుటవనాచేతుల మీద పడ్డాయి

"ఇంకెవర్నయినా చేసుకోవాలని వుంటే చెప్పెయ్యరా?...మీ మామయ్యతో విరోధం వచ్చినా నీకిష్టంవున్న పిల్లనే చేస్తాను. నాన్నగారిదెంత విశాల హృదయం...అయినకు మనస్సులోనే వడేవడే నమస్కరించుకున్నాను. కాని ప్రపంచంలో రాధతో సమానమైన బాళు:టారా...రాధకు రాధే సాటి అనిపించింది.

"బంగారపు బొమ్మలాంటిపిల్ల; మొన్ననే యస్.యస్ యల్.సి కూడా పాస్అైంది లలితకెవ్వరా వంకపెట్టేది" అంటుంది అమ్మ.

"ఎంత ఆలోచించినా లలితలాంటి అమ్మాయి నీకు దొరకదు"అంటూనాన్న.

ఎప్పుడూ ఇంట్లో వి ని పిం చే మాటలే అని ఎన్నాళ్ళుగానో వింటున్నానా మాటలు కాని అవి నా హృదయంలోకి రాలేదు చిన్న నాడు నాతో కలిసి ఆడుకున్న నిన్ను గురించి ఆలోచించలేదు. నా హృదయంలో వలపుబృందావనాన్ని పెంచింది, పుష్పింప చేసింది రాధే...రాధ పుష్పింపచేసిన వలపు నవ్వుల పువ్వులు లలితకు అంకితం చేయాలా... అది ఎలా సాధ్యం...అనిపించింది. కాని మన ఆనందమే మరొకరి ఆనందమై ఆ ఆనందాన్ని బాధు ఆశించినప్పుడు మనం తప్పక త్యాగంచేయాలి. నేను బాధపడి అయినా అమ్మా నాన్నల్ని సంతోషపెటాలనుకున్నాను. నేను పెళ్ళికి ఒప్పుకున్నాను ఆ నెలలోనే మన అద్దరి వివాహం వైభవంగా జరిగింది

* * *

ఆర్భాటి మలెల వాన్నుపై నేను పరిధానంగా కూర్చున్నాను నీవు వ్యవధుపైన పాసాలలో నా పాదాలు స్పృశించాలవు తల నిండా మల్లెలు. పిరిడులదాటని మలెపూల జడి. తల్లనిపిరి అదేకలం జాకెట్టు కాటుకి తీర్చిన సోగకన్నులు. కంఠంలోనిలా వెలగే కుందుమల్లెలు, సర్వాలంకారాలతో సాధారణ రతిదేవిలా వున్నావు నేను నీర్జీవమైనరాయిలా వున్నాను. ఆ వయస్సులోనా నీకు ఆ కళ్ళకు రాధలా కనపించావు. ఆ వయస్సులోనా నీకు నీ కళ్ళలోకి చూస్తూ చుక్కలాన్నీ పైకెత్తాను. "స్వామీ!" అన్నావు రాధలా పలవటం నీకూ ఇష్టమని అనుకున్నాను. నీలో నా రాధ అంశ ఎక్కడో కనిపిస్తుంది. "రాధా"...అని పెదవులు కదిలాయి. నిన్ను అక్కున చేర్చుకొని రాధా! రాధా!...అనుకున్నాను. గుడిలో ప్రభాతభేరి గిలగజ మ్రోగింది.

* * *

ఇక నుండి రాధకు నేను దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నాను అప్పటికే ఆ స్కూలులో మాయిద్దరిమీదా గుసగుసలు బయలుదేరినై. రాధసుఖం కోరుకునే. నేను ఆమెకు దూరమయ్యాను నేను ఆ వూరునుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను. సెలవుల్లో గడిచాయి రిపోర్టింగ్ రోజున రిలీవింగ్ ఆర్డర్సుకోసం నెల్లూరు వెళ్ళాను

ఇప్పుడు రాధ బాలా మారిపోయివుంటుంది మెడలోనచ్చని మంగళసూత్రాలు నల్లపూసల సొరుగు, కాళ్ళకు ఘల్లు ఘల్లుమనే మట్టెలు. కొత్తపెళ్ళికూతురు కళకళలాడుతుంటుంది రాధ తన పెళ్ళి శుభలేఖ పంపలేదు నేను ఇంకా బాధపడతానని ఆలాచేసివుంటుంది నేను కూడా శుభలేఖ పంపకుండానే పెళ్ళిచేసుకున్నాను. రాధకు నాముఖంచూపాలంటే ఎంతధైర్యం కావాలి... ఎంతశక్తికావాలి నాకుచెప్పకుండానే పెళ్ళిచేసుకున్నానదనూ ...

రాతోయే సంఘటనా ఫలితాన్ని ఎలా నిగ్రహించుకోవాలి; ఆలోచిస్తూ స్కూల్లో అడుగు పెట్టాను రాధ అందరికంటే ముందే వచ్చి స్టాఫ్ రూంలోకూర్చుంది. విద్యార్థులంతా తగిలవడిపోతున్నట్టనిపించింది. రాధను చూడగానే ఆమె నేనూ హించినట్లుగాలేదు. రాధకు వివాహంకాలేదు రాధ నన్ను మోసం చేయలేదు రాధ నారాధగానే వుంది నాగుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నట్టయింది. నన్ను నేను నిగ్రహించుకోవటమెలాగా అనిపించింది. "మేరు ధరాతలము కన్నారీరుడవు, గంభీరుడవని" అనాడు రాధ అన్నమాటలే నాకు మేరువర్వతమంత శక్తినిచ్చాయి, బాధనంతా హృదయంలో దాచుకొని "రాధా! కులాసాగా వున్నావా"? అన్నా